క్లుప్తంగా

నేడు సర్వసభ్య సమావేశం

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పోరెళ్ల సునిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య అధ్యక్షతన జరిగే సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తి నివేదికతో సకాలంలో హాజరుకావాలన్నారు.

నేడు ముగ్గుల పోటీలు

నల్లగొండ టూటౌన్ : సంక్రాంత్రి పండుగ సందర్భంగా నీలగిరి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కార్యాలయం వద్ద గురువారం ఉదయం 10 గంటలకు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె.వీ.రమణాచారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగ అంశంగా ముగ్గుల పోటీలు ఉంటాయని, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బస్ సర్వీస్ ప్రారంభం

చండూరు(గట్టుప్పల) : ఇబ్రహీంపట్నం డిపో ఆర్టీసీ బస్ సర్వీస్ గట్టుప్పల మండల కేంద్రానికి గురువారం నుంచి ప్రారంభంకానుందని సర్పంచు ఇడెం రోజా, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడెం కైలాసం బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం ఇబ్రహీంపట్నం నుంచి 6.30 గంటలకు బయలుదేరి గట్టుప్పలకు 8.30 గంటలకు చేరుకుంటుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వినతిపత్రం అందజేత

రామగిరి(నల్లగొండ) : జిల్లాలోని ఎస్సీ హాస్టళ్లలో సామగ్రిని టెండర్ల ద్వారా కొనుగోలు చేయాలని కోరుతూ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్ బుధవారం ఎస్సీ అభివృద్ధి శాఖ జేడీ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్ అధికారులు నాణ్యత లేని కిరాణం, ఇతర పదార్థాలు కొనుగోలు చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.

బోరువేయడానికి సాయం

నాంపల్లి : మండంలోని నేరళ్లపల్లి గ్రామంలో నీటి సౌకర్యార్థం బోరువేయడానికి మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రూ. 50 వేలు అందించారు. అడిగిన వెంటనే స్పందించిన రాజగోపాల్‌రెడ్డికి బుధవారం గ్రామస్తులు వెంకటచారి, నరేష్, మహేష్, రాములు, వెంకటమ్మ, మల్లమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

ఫార్మా కంపెనీ నిర్మాణాన్ని అడ్డుకుంటాం

మునుగోడు : మండలంలోని కిష్టాపురం గ్రామ శివారులో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ అనుమతి రద్దు చేయకుంటే పనులను అడ్డుకుంటామని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుర్జ రామచంద్రం అన్నారు. బుధవారం మునుగోడులో సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసి విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తిరిపారి వెంకటేశ్వర్లు, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కన్వీనర్ ఈదులకంటి కై లాస్‌గౌడ్, బండారి శంకర్, కురుమర్తి ముత్తయ్య పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

చండూరు : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గట్టుప్పల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను బుధవారం జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, సర్పంచు ఇడెం రోజా, ఎస్ఐ సురేష్‌లు ప్రారంభించారు. ఎంపీటీసీ అవ్వారి గీత శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇడెం కైలాసం, యూత్ సభ్యులు దోర్నాల వినయ్‌కుమార్, భీమగాని సుభాష్, కొంగరి మల్లికార్జున్, ఇడెం విజయ్‌కుమార్ ఉన్నారు.

బెంచీలు అందజేత

నల్లగొండ రూరల్ : బీమా చేసి ధీమాగా ఉండాలని ఎల్ఐసీ సికింద్రాబాద్ డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ సంధ్యారాణి అన్నారు. మండలంలోని అన్నెపర్తి గ్రామాన్ని బీమా గ్రామంగా మార్చిన అదే గ్రామానికి చెందిన ఏజెంట్ కోటగిరి సూర్యనారాయణను బుధవారం అభినందించారు. అనంతరం గ్రామ ప్రజల సౌకర్యార్థం రూ.75 వేల విలువగల సిమెంట్ బెంచీలను గ్రామ పంచాయతీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తులంతా బీమా చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల అరవింద్‌రెడ్డి, మేజేజర్ ప్రసాదరావు, బ్రాంచ్ 2 మేనేజర్ వెంకన్న, కార్యదర్శి విజయ, వెంకట్‌రెడ్డి, జయేందర్‌రెడ్డి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

అనాథలకు దుప్పట్ల పంపిణీ

శాలిగౌరారం : మండల కేంద్రంలోని అనాథలు, మతిస్థిమితంలేనివారు, సంచారజీవులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ ప్రతినిధులు బుధవారం దుప్పట్లు పంపిణీచేసి అన్నదానం చేశారు. క్లబ్ అధ్యక్షుడు బుడిగె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి దునుక వెంకన్న, ప్రతినిధులు గుజిలాల్ శేఖర్‌బాబు, వీపూరి పరాంకుశం, సత్యం, మల్లేష్, నరేందర్, శంకర్, వెంకటరామశర్మ, శ్రీనివాస్, రమేష్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నాంపల్లి : సంక్రాతి పండుగ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని పెద్దాపురం గ్రామం తెలంగాణ ఆదర్శ పాఠశాలలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్త్రీనిధి రాష్ట్ర అధ్యక్షురాలు గాలెంక ఇందిర హాజరై గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మారనున్న రోడ్ల రూపురేఖలు

- రూ. 9.80 కోట్ల వ్యయంతో రోడ్ల అభివృద్ధికి శ్రీకారం
- తీరనున్న వాహనదారుల ఇబ్బందులు


డబుల్ రోడ్డుగా మారనున్న శాలిగౌరారం-గురుజాల ప్రధాన రోడ్డు


బీటీ రెన్యూవల్ కానున్న పావురాలగూడెం-చొల్లగూడెం రోడ్డు

శాలిగౌరారం : మండలంలోని ఆర్అండ్‌బీ రోడ్లకు మహర్దశ పట్టుకుంది. ఎంతోకాలంగా అధ్వానంగా ఉన్న రోడ్లు ఎట్టకేలకు అభివృద్ధి చెందనున్నాయి. దీంతో మండల ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు తొలగనున్నాయి. రోడ్ల అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్ కృషితో ప్రభుత్వం రూ.9.80 కోట్ల నిధులను మంజూరు చేసింది. అన్ని రకాల అనుమతులు రావడంతో మరికొద్ది రోజుల్లోనే పనులు ప్రాంభించేందుకు ఆర్అండ్‌బీ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు.

58 కిలోమీటర్ల పొడవు ఆర్అండ్‌బీ రోడ్లు

మండలంలో పంచాయతీరాజ్ రోడ్లు మినహాయిస్తే ఆర్అండ్‌బీ రోడ్లు 58 కిలోమీటర్ల పొడవు ఉన్నాయి. అందులో ఎండీఆర్ (మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్డు) కడపర్తి-గురుజాల రోడ్డు 17.6 కిలోమీటర్లు, ఓడీఆర్(ఆర్డినరీ డిస్ట్రిక్ట్ రోడ్డు) 40.4 కిలోమీటర్లు పొడవు ఉన్నాయి. ఇందులో ఎండీఆర్‌గా ఉన్న కడపర్తి-గురుజాల సింగిల్ రోడ్డును రూ.18 కోట్ల వ్యయంతో ఇప్పటికే 12.9 కిలోమీటర్లు డబుల్ రోడ్డుగా అభివృద్ధి పరిచారు.

రూ. 5 కోట్ల వ్యయంతో 2 కిలోమీటర్లు డబుల్ రోడ్డు

శాలిగౌరారం నుంచి గురుజాల వరకు ఉన్న ఆర్అండ్‌బీ సింగిల్ రోడ్డును రెండు కిలోమీటర్ల పొడవు రామగిరి శివారు వరకు డబుల్ రోడ్డుగా అభివృద్ధి పరిచేందుకు సీఆర్ఎఫ్(సెంట్రల్ రోడ్స్ ఫండ్స్) నిధుల నుంచి ప్రభుత్వం రూ. 5 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఇందులో 1.60 కిలోమీటర్లు బీటీ డబుల్ రోడ్డు, 400 మీటర్లు సీసీ డబుల్ రోడ్డు వేయనున్నారు. అధికారులు ఆన్‌లైన్ పద్ధతిలో టెండర్ ప్రక్రియను కూడా పూర్తిచేశారు. సూర్యాపేటకు చెందిన డీఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ రోడ్డు నిర్మాణ పనులను దక్కించుకుంది. అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తికాగానే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. దీంతో 17.6 కిలోమీటర్ల పొడవు ఉన్న కడపర్తి-గురుజాల ఎండీఆర్(మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్డు) 14.9 కిలోమీటర్లు డబుల్‌రోడ్డుగా అభివృద్ధి చెందనుంచి. ఆర్అండ్‌బీ ద్వారా రెండు కిలోమీటర్లు అభివృద్ధి పరచేందుకు రూ. 5 కోట్లు నిధులు మంజూరైనట్లు సమాచారం.

రూ. 4.80 కోట్లతో బీటీ రోడ్లు రెన్యూవల్

శాలిగౌరారం మండలంలోని ఆర్అండ్‌బీ ఓడీఆర్(ఆర్డినరీ డిస్ట్రిక్ట్ రోడ్డు) రోడ్ల ను అభివృద్ధి పరిచేందుకు రూ. 4.80 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో ఈదులూరు-మనిమద్దె రోడ్డును రూ. 1.80 కోట్ల వ్యయంతో బీటీ రెన్యూవల్ చేయనున్నారు. అందులో 2 కిలోమీటర్లు బీటీ రెన్యూవల్ జరుగనుండగా తక్కెళ్లపహాడ్ గ్రామంలో 800 మీటర్లు సీసీ రోడ్డు, ఎన్‌జి కొత్తపల్లి గ్రామంలో 500 మీటర్ల సీసీ రోడ్డు నిర్మించనున్నారు. అదేవిధంగా శాలిగౌరారం-మాధారంకలాన్ రోడ్డులో పావురాలగూడెం బస్‌స్టాప్ నుంచి చొల్లగూడెంలోని 365వ నంబర్ జాతీయ రహదారి వరకు 7 కిలోమీటర్లు బీటీ రెన్యూవల్ పనుల కోసం ప్రభుత్వం రూ. 3 కోట్లు మంజూరు చేసింది. అందులో 6.2 కిలోమీటర్లు బీటీ రెన్యూవల్ పనులు చేపట్టనుండగా పావురాలగూడెం గ్రామంలో 300 మీటర్లు సీసీ రోడ్డు, ఊట్కూరు గ్రామంలో 500 మీటర్లు సీసీ రోడ్డును నిర్మించనున్నారు.

రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది



మండల కేంద్రం నుంచి గురుజాల వరకు డబుల్ రోడ్డు పూర్తయితే యాదాద్రిభువనగిరి, సూర్యాపేట జిల్లాలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాతో రవాణా సౌకర్యాలు పెరగనున్నాయి. మండలంలో ఇప్పటికే మూసీనదిపై బ్రిడ్జి నిర్మాణం పూర్తికాగా అప్రోచ్ రోడ్ల నిర్మాణం కొనసాగుతుంది.

– గుండా శ్రీనివాసులు, సర్పంచ్, గురుజాల

నిధులు మంజూరయ్యాయి



మండలంలో ఆర్అండ్‌బీ రోడ్ల అభివృద్ధికి రూ. 9.80 కోట్లు నిధులు మంజూరయ్యాయి. పనులకు సంబంధించిన అన్నిరకాల అనుమతులు ప్రభుత్వం నుంచి వచ్చాయి. అగ్రిమెంట్ ప్రక్రియ మాత్రమే పెండింగ్‌లో ఉంది. అగ్రిమెంట్ కాగానే రోడ్డు పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం.

-సంతోష్‌కుమార్, ఆర్అండ్‌బీ ఏఈ

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తాం


మునుగోడు : జక్కలవారిగూడెంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు : ఉప ఎన్నిక సమయంలో నియోజకవర్గంలోని ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలుచేస్తామని, ఇప్పటికే దాదాపు సగం హామీలు అమలుచేశామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కిష్టాపురం, ఇప్పర్తి, పలివెల, జక్కలవారిగూడెం, రావిగూడెం, సింగారం, దుబ్బకాల్వ గ్రామాల్లో దాదాపు రూ. 2 కోట్ల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులతోపాటు గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మునుగోడు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, అందుకు అవసరమైన నిధులను అడిగిన వెంటనే మంజూరు చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని ప్రతి వీధిలో సీసీ రోడ్లు, మురికి కాల్వల నిర్మాణంతోపాటు ఇతర అభివృద్ధి పనులను ఆరు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి, పంచాయతీరాజ్ డీఈ రఘుపతి, ఎంపీడీఓ జానయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తంరెడ్డి, నాయకులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, జాజుల అంజయ్యగౌడ్, పోలగోని సైదులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గోపాలమిత్రల సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ అగ్రికల్చర్ : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గోపాలమిత్రలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గోపాలమిత్రల సంఘం ప్రతినిధులు బుధవారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అర్హులైనవారిని పశు సంవర్ధక శాఖ లో ఆఫీస్ సబార్డినేటర్లుగా నియమించాలని, ఉత్తమ సేవలందించిన గోపాలమిత్రలకు అవార్డులు అందజేయాలని, బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కారసాని వెంకట్, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగం శ్రీను, ఉపాధ్యక్షుడు గామయ్య, కోశాధికారి మహేష్, గౌరవ సలహాదారులు ఎస్.సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్, సందీప్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 2004–05 విద్యా సంవత్సరం పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు బుధవారం నార్కట్‌పల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు శాలువా కప్పి, మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండారు చంద్రశేఖర్, మహేష్, మెరుగు శ్రావణ్, శంకర్, రాంబాబు, మహేశ్వరి, శోభారాణి పాల్గొన్నారు.

మంత్రి సబితాఇంద్రారెడ్డి ఘన స్వాగతం


నకిరేకల్ : మంత్రి సబితకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని మినీ స్టేడియంలో నిర్వహించిన కబడ్డీ పోటీల బహుమతుల ప్రదానోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డికి స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య క్యాంపు కార్యాలయం వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం మండలంలోని పాలెం గ్రామంలోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయన్ని మంత్రి సందర్శించి పూజలు నిర్వహించారు. ఆలయంలో అర్చకులు ఆమెకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.

కబడ్డీ పోటీల్లో విజేతలు వీరే

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నకిరేకల్ మినీ స్టేడియంలో జరుగుతున్న ప్రభుత్వ పాఠశాలల నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు బుధవారం రాత్రి ముగిశాయి. నియోజకవర్గవ్యాప్తంగా ఆరు మండలాల్లో 52 హైస్కూళ్ల నుంచి రెండు జట్ల చొప్పున (బాలురు,బాలికలు) మొత్తం 104 జట్లు పోటీల్లో తలపడ్డాయి. గెలుపొందిన జట్లకు మంత్రి సబితాఇంద్రారెడ్డి బహుమతులు అందజేశారు. బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో నకిరేకల్ జెడ్పీ హైస్కూల్, ద్వితీయ స్థానంలో నకిరేకల్ ఏవీఎం ఎయిడెడ్ స్కూల్, తృతీయ స్థానంలో అక్కెనపల్లి హైస్కూల్, నాలుగో స్థానంలో నెమ్మాని, 5వ స్థానంలో అమ్మనబోలు, ఆరో స్థానంలో బొల్లేపల్లి, 7వ స్థానంలో నార్కట్‌పల్లి, 8వ స్థానంలో గుండ్రాంపల్లి జట్లు నిలిచాయి. బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో కట్టంగూరు హైస్కూల్, ద్వితీయ స్థానంలో తాటికల్, తృతీయ స్థానంలో నకిరేకల్ జెడ్పీహెచ్ఎస్, నాలుగో స్థానంలో చెర్కుపల్లి, 5వ స్థానంలో మంగళపల్లి, ఆరో స్థానంలో అక్కెనపల్లి, 7వ స్థానంలో వెల్లంకి, 8వ స్థానంలో గుడివాడ జట్లు నిలిచాయి. రెండు విభాగాల్లో ప్రథమ బహుమతి రూ. 20 వేలు, ద్వితీయ రూ.15వేలు, తృతీయ రూ.10 వేలు, నాలుగో బహుమతి రూ.8వేలు, ఐదు, ఆరో బహుమతి రూ.7 వేలు, ఏడో బహుమతి రూ.5వేలు, షీల్డులు అందజేశారు. ఓటమి పాలైన ప్రతి స్కూలు జట్టుకు రూ.2116 చొప్పున అందజేశారు.

విద్యాశాఖ మంత్రికి వినతి

శాలిగౌరారం : మండలంలోని భైరవునిబండ గ్రామంలో ప్రభుత్వ జెడ్పీహెచ్ఎస్ స్థలాన్ని ఆక్రమించి పాఠశాల ప్రహరీ నిర్మాణాన్ని అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డికి స్థానిక సర్పంచ్ దండ రేణుకఅశోక్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. పాఠశాల స్థలంలో అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టిన గ్రామానికి చెందిన కోతి దశరథ, కోతి కర్ణాకర్, కోతి యాదగిరి, బందెల శేఖర్ అనే వ్యక్తులు పాఠశాల ప్రహరిగోడ నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారన్నారు.

బ్యాగులు, బెల్టుల పంపిణీ


బ్యాగులు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్ నీరజ

నల్లగొండ: గురుకుల విద్యార్థినులు క్రమశిక్షణ కలిగి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నల్లగొండ పట్టణ పరిధిలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నీరజ అన్నారు. విద్యార్థినులకు ప్రభుత్వం సరఫరా చేసిన స్కూల్ బ్యాగ్స్, ఐడీ కార్డులు, బెల్ట్‌లను పేరెంట్ కమిటీ సభ్యుల సమక్షంలో బుధవారం ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యమంలో 9వ వార్డు కౌన్సిలర్ చినాలా అలివేలుజానయ్య, గురుకులాల పేరెంట్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఆకులపల్లి శ్రీను, స్కూల్ పేరెంట్ కమిటీ అధ్యక్షుడు ఆరెకంటి నర్సింహ, ప్రధాన కార్యదర్శి బొజ్జ పాండు, వైస్ ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రజిత, కమిటీ సభ్యులు మాదగోని శ్రీదేవి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థ ప్రారంభం

నల్లగొండ రూరల్ : పట్టణంలోని 19వ వార్డులో ఎంఎస్ఎంఈ నోడల్ అధికారి నవీన్‌కుమార్ వార్డు కౌన్సిలర్ రాములమ్మతో కలిసి బుధవారం నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ ఈ కేంద్రంలో 30 మంది మహిళలకు ఫ్యాషన్ గార్మెంట్‌పై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. గౌస్, రమ్య, అభినయశ్రీ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.


శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్

సబ్సిడీ రేషన్ బియ్యాన్ని కొనసాగించాలి

చిట్యాల : కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ రేషన్ బియ్యాన్ని కొనసాగించాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ బియ్యాన్ని కేజీ తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, జిట్ట నగేష్, శ్రీనివాస్, రాజయ్య, పెద్దులు, కుమారస్వామి, రాములు ఉన్నారు.

కేతేపల్లి : రేషన్ బియ్యం తగ్గింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం కేతేపల్లి తహసీల్దారు వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చినవెంకులు, జిల్లా సహాయ కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, చెవుగోని నాగయ్య, సొడయ్య, అంజయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వం అందజేత

కేతేపల్లి : దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ పేదల పొట్టకొట్టేవిధంగా మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చినవెంకులు ఆరోపించారు. బుధవారం కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంఘం మండల అధ్యక్షుడు సీహెచ్.లూర్దుమారయ్య, నాగయ్య, దుర్గయ్య, కృష్ణ, రాజు, శకుంతల సరోజ పాల్గొన్నారు.

ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

మునుగోడు : ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని మునుగోడు సబ్ పోస్టుమాస్టర్ వై.స్వర్ణలత అన్నారు. బుధవారం మునుగోడు సబ్ పోస్టాఫీసు పరిధిలోని తాళ్లవెల్లాంలం గ్రామ బ్రాంచ్ పోస్టుమాస్టర్ చికిలమెట్ల రవీందర్ పదవీ విరమణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రవీందర్‌ను ఆ శాఖ అధికారులు సిబ్బంది పూలమాల, శాలువాలతో సన్మానించి వీడ్కోలు పలికారు. బుచ్చిబాబు, కృష్ణయ్య, రామస్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా కుడారై ఉత్సవాలు


నల్లగొండలోని రామాలయంలో కుడారై పూజలు నిర్వహిస్తున్న అర్చకులు


నల్లగొండలోని రామాలయంలో కుడారై వేడుకల్లో పాల్గొన్న భక్తులు

రామగిరి (నల్లగొండ) : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం నల్లగొండ పట్టణంలోని పలు ఆలయాల్లో కుడారై ఉత్సవాలను కనులపండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల నైవేద్యాలను స్వామివారికి సమర్పించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై మంగళహారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో..

పట్టణంలోని రామగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బుధవారం కుడారై ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. 108 ఇత్తడి, 54 వెండి గంగాళాలలో పాయసం నింపి శ్రీ గోదారంగమన్నారు స్వామికి నివేదన చేసి కుడారై పూజా మహోత్సవం నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, ఈఓ జయరామయ్య, వేణుగోపాల్‌రావు, యాట జయప్రద, వేదాంతం శ్రీనివాసాచార్యులు, కక్కిరేణి లక్ష్మీనారాయణ, పాదం ప్రియాంక, హనుమంతు, మరియాల స్వామి, శింగిరికొండ శశంకర్, చకిలం సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థ కాలనీలో..

పట్టణంలోని దేవరకొండ రోడ్డు సిద్ధార్థ కాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కుడారై మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి మల్లారావు, కోశాధికారి శ్యామ్, నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణరావు, రామలింగారావు, సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పానగల్లు వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

పానగల్లు శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కుడారై ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ చైర్మన్ కొడదల యాదగిరి, కౌన్సిలర్ బుర్రి రజితయాదయ్య, బాతుక యాదయ్య, శివరాం, వెంకటేశ్వర్లు, వేముల కృష్ణయ్య, కుడుదల విజయ్ పాల్గొన్నారు.

వీటీ కాలనీలో..

వీటీ కాలనీలోని శ్రీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు కుడారై ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుప్పావై కార్యక్రమం నిర్వహించారు. ఎన్.సి.పద్మ, లతమ్మ, అంజక్క, భారతి, జ్యోతి, కమల, సుమలత, విజయ, ఆలయ అర్చకులు పవన్‌శర్మ, సాయి శర్మ తదితరులు పాల్గొన్నారు.

సంతోషిమాత ఆలయంలో....

పట్టణంలోని శ్రీ భక్తాంజనేయ సంతోషిమాత ఆలయంలో కుడారై మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గోదా రంగనాయక స్వామి వారికి అభిషేకం నిర్వహించి 108 గంగాళాలల్లో పాయసాన్ని నివేదించారు. ఆలయ చైర్మన్ లకడాపురం వెంకటేశ్వర్లు, అర్చకులు కారంపూడి మోహనాచార్యులు, శ్రీకాంత్ చార్యులు, సిబ్బంది మహేష్, రాములు, శ్రీదేవి, దాసురావు వాణిదేవి, ఎడ్ల గీతశ్రీనివాస్, గట్టు ఉజ్వల, గట్టు రాజు, నల్ల చంద్రకళ, గిరిజ, జ్యోతి, సౌజన్య, అనంతలక్ష్మి పాల్గొన్నారు.


సిద్ధార్థ కాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

నల్లగొండ టౌన్ : పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో గల చంద్రగిరి విల్లాస్ కాలనీలోని శ్రీ గోదాసమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం కుడారై ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ముందుగా తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన ప్రవచకులు సంపత్ ఆచార్య భక్తులకు తరుప్పవై ప్రవచనం చేశారు. వేంకటేశ్వరస్వామి కీర్తనలు ఆలపించి భక్తులకు కుడారై ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహాచార్యులు, కాలనీ అధ్యక్షుడు గోవిందు సుధాకర్, ప్రధాన కార్యదర్శి గుత్తా రవీంద్రనాథ్, రాపోలు దత్తగణేశ్, కప్పల లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, వెంకట్, సత్తయ్య పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ను సద్వినియోగం చేసుకోవాలి


నార్కట్‌పల్లి : బ్రోచర్ ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్

నార్కట్‌పల్లి : చూపు సమస్యలతో బాధపడుతున్నవారు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కంటి వెలుగు అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 18 నుంచి ప్రతి గ్రామంలో క్యాంపులు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు ఇస్తారని తెలిపారు. ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, వైస్ ఎంపీపీ యాదగిరి, ఎంపీడీఓ యాదగిరి, ఎంపీఓ సత్యనారాయణ, వైద్యాధికారి సారా సుల్తానా, శ్రీనివాస్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్ : కంటి వెలుగు కేంద్రాల వద్ద టాయిలెట్స్, టెంట్లు, కుర్చీలు, తాగు నీటి వసతి, విద్యుత్ సరఫరా తదితర సౌకర్యాలు కల్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మున్సిపల్ కమిషనర్ కె.వీ. రమణాచారి ఆదేశించారు. బుధవారం నీలగిరి పట్టణంలోని పలు వార్డుల్లో స్థానిక కౌన్సిలర్లతో కలిసి పర్యటించారు. ఈ నెల 17వ తేదీనాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలని అధికారులకు సూచించారు. కౌన్సిలర్లు బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఖయ్యూంబేగ్, సమి, డీఈలు అశోక్‌కుమార్; నరసింహారెడ్డి, ఏసీపీ నాగిరెడ్డి, ఏఈ రవీందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మూర్తుజా అలీ, ఎస్. శంకర్, జి. శ్రీనివాస్, ఆర్వో ఆరీఫుద్దీన్ పాల్గొన్నారు.

మర్రిగూడ : కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులకు, ప్రజాప్రతినిధులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, వైద్యులు దీపక్, సూపరింటెండెంట్ యాకుబ్‌అలీ, ఎంపీఓ ఝాన్సీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మ, యశోద, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ధనుర్మాసోత్సవం



నృత్యం చేస్తున్న చిన్నారులు

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి నల్లగొండ పట్టణంలోని రామాలయంలో చిన్నారులు మిరియాల నక్షత్ర, ఆరోహి, ఆరాధ్య, మహతి చేసిన కూచిపూడి నృత్యాలు ఎంతగానో అలరించాయి. అనంతరం వారికి ప్రవచనకర్త పోగంటి వెంకటాచార్య, ఆలయ చైర్మన్ చకిలం వేణుగోపాలరావు, డైరెక్టర్లు వేదాంతం శ్రీనివాసచార్యులు, కక్కిరేణి లక్ష్మీనారాయణలు బహుమతులు అందజేశారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ నల్లగొండ

క్యాలెండర్ల ఆవిష్కరణ

నల్లగొండ : తెలంగాణ గ్రామీణ నీటి పారుదల ఇంజనీర్ల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సన క్యాలెండర్, డైరీని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి బుధవారం నల్లగొండలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆవిష్కరించారు. జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ కాంతమ్మ, కె.సురేష్, ఏపాల సత్యనారాయణరెడ్డి, బి.యాదయ్య, ముజీబుద్దీన్, ఎం.శ్రీనివాసులు, సురేందర్, రాంబాబు పాల్గొన్నారు.

చండూరు(గట్టుప్పల) : సమాచార హక్కు పరిరక్షణ సమితి 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం గట్టుప్పల పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ సురేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేపూరి సతీష్‌కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

చండూరు : గట్టుప్పల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ ఇడెం రోజా బుధవారం టీపీయూఎస్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఇడెం కై లాసం, రవీందర్‌రావు, బండారు శ్రీశైలం, మల్లేశం, నరేందర్‌రెడ్డి , రమణ, కేశవ పాల్గొన్నారు.

చిట్యాల : సీఆర్‌పీ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను చిట్యాల పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు బాదం భిక్షపతి బుధవారం ఎంఈఓ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. సమగ్ర శిక్షా జాక్ గౌరవ అధ్యక్షుడు బోయ శ్రీనివాసులు, సీఆర్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిపాటి జాన్‌కిశోర్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మేడి ప్రవళిక, జయకాంత్, గీత, సరిత, వరలక్ష్మి, యాదమ్మ ఉన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న చైర్మన్ నరేందర్‌రెడ్డి